
# కెరటాలు


(స్త్రీ పాత్ర లేని నాటిక)

రచన: హెచ్. వెంకట్రావు



894.8272
VEN

జయశ్రీ
పబ్లికేషన్స్



AOUAL05B135

# కెరటాలు

(స్త్రీ పాత్రలేని నాటిక)

-: రచన :-

చిలకలపూడి వెంకట్రావు

FOR FAVOUR OF REVIEW

NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D.P.R I.
Acc. No.
10803

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N10803

ముద్రణ :
డిసెంబరు
1970

2
T
894.8272
VEN

1-25

ప్రతులకు :
స్టూడెంట్సు బుక్ సెంటర్
విజయవాడ - 2

ప్రింటర్సు :
రాజా ప్రెస్, విజయవాడ-1

# అంకితము

మా అభివృద్ధికై అహర్నిశలు, శ్రమించి మాకు
ఉన్నత మార్గాన్ని చూపిన మా జనకులు :

కీ. శే. చిలకలపూడి ధర్మారావుగారికి

రచయిత—

4

Dr. B. R. AMBEDKAR
OPEN UNIVERSITY
894.8272 N-10803
VEN

AUTHOR : [illegible]

TITLE : [illegible]

Dr. B. R. AMBEDKAR
OPEN UNIVERSITY
LIBRARY
HYDERABAD-500 033

5

# ముందుమాట

జగన్, పరమేశం పాత్రలు నటులు తమ సమర్థతను ప్రదర్శించుకోడానికి వీలుగా చిత్రించారు రచయిత.

కుటుంబకథను ఉత్కంఠ ప్రధానంగా రచయిత చిత్రించారు.

నేడు దేశంలో గ్రామ గ్రామాన నాటికల పోటీలు ఏర్పర చటం-అనేకమంది ఔత్సాహికులు రచయితలుగా ముందుకురావడం జరుగుతోంది। ఈ విస్తృత కార్య భారం మొత్తం నాటకులపైన బడింది. కళా పోషకులు, కళా రాధకులు ఈ బరువు బాధ్యతలు మోస్తున్నారు ఆ విషయం కూడా రచయిత దృష్టిలో ఉంచుకొని ఈ నాటిక వ్రాశారు. స్త్రీ పాత్రలేకుండా చేశారు. రచయిత సి.హెచ్. వెంకట్రావుగారు.

ఔత్సాహికులు సరదాగా ప్రర్శించుకోటానికి అనువైన నాటిక "కెరటాలు".

మైత్రేయ—

ఈ నాటికను ప్రదర్శించుకోవడానికి ఎవరి అనుమతి అవసరంలేదు. అందరూ ప్రదర్శించుకోవచ్చు.

తెలియపరిస్తే సంతోషం....

రచయిత—

అడ్రసు :
సి. హెచ్. వెంకట్రావు,
C/o. జయశ్రీ పబ్లికేషన్స
కొత్తపేట, విజయవాడ-1

7

ఈ నాటికను అనేక చోట్ల ప్రదర్శించి, బహుమతు లను అందుకున్న రాహుల్ సమాఖ్య, లోకో మెకానికల్ స్టాఫ్, విజయవాడవారికి నా కృతజతలు.

ఆ నాటి నటవర్గం :

| | | |
|---|---|---|
| పరమేశం | : | డి వి. సుబ్బారాజు |
| రామేశం | : | యన్. ఎలీషా |
| కామేశం | : | జాన్ భాస్కరరావు |
| జగన్ | : | యస్ వసంతరాయలు |
| రంగన్న | : | డి. వెంకటరత్నం |
| జయరాం | : | వై. రాజరత్నం |

మ్యూజిక్ : వి, చలం అండ్ పార్టీ

ఆహార్యం : శాస్త్రి అండ్ పార్థసారధి

దర్శకత్వం : మాంచాల ఎలీషారావు

# ఇందులోని పాత్రలు

1. పరమేశ్వరరావు .... రిటైర్డు ఫారెస్టు ఆఫీసరు
వయస్సు 60 సంవత్సరాలు

2. రామేశం ... ఇంజనీరు
వయస్సు 30 సంవత్సరాలు

3. కామేశం ... ఆర్టిస్టు
వయస్సు 30 సంవత్సరాలు
(నావెల్టీగా వుండి, హాస్యంగా మాట్లాడుతాడు)

4. జగన్ ... పరమేశంగారి మేనల్లుడు
వయస్సు 25 సంవత్సరాలు
(లేటెస్టుగా వుంటాడు, నాజకాలరాయుడు)

5. రంగన్న ... పరమేశంగారి నమ్మిన నౌకరు
వయస్సు 50 సంవత్సరాలు

6. జయరాం ... ప్లీడరు
వయస్సు 45 సంవత్సరాలు

# కెరటాలు

( తెరలేస్తుంది, అది పరమేశంగారి బిల్డింగ్, మధ్య హాలు. హాలు మధ్యలో ద్వారం, ద్వారం ప్రక్కగా మేడమీదకు మెట్లు వుంటాయి, హాలులో ఒక టేబుల్‌మీద రేడియో వుంటుంది హాలు మధ్యలో సోఫా, సోఫాకి ఎదురుగా టీపాయి, పూలకుండి వుంటాయి. ప్రభాతగీతం వినిపిస్తూ వుంటుంది, పరమేశంగారి నౌకరు రంగన్న, హాలంతా సర్ది పూల కుండీలో పూలు మార్చుతాడు. ఇంతలో పేపర్ బోయ్ పేపరు తెస్తాడు రేడియో ఆన్ చేసి లోపలకు వెళతాడు.)

( పరమేశం మేడపైనుండి క్రింద హాల్లోకి వచ్చి రేడియో ఆఫ్ చేసి సోఫాలో కూర్చుంటాడు. పేపరు చూస్తుండగా రంగన్న ట్రేలో కాఫీ తీసుకొచ్చి టేబుల్ మీద పెడతాడు, పరమేశంగారు కాఫీ తాగుతూ వుండగా నేపథ్యంలో నాలుగు వైపులనుండి ఒకవైపు తరువాత మరొకవైపునుండి, నాన్నా, నాన్నా, అన్న పిలుపు వినిపించును. పరమేశం చకితుడై ఆ శబ్దం వచ్చిన వైపునే చూస్తూ తన శాంతి పిలిచినట్లుగ భ్రమిస్తాడు )

పర : వచ్చావా తల్లీ ....రా అమ్మరా। ....నీ రాకకోసమే పరితపిస్తున్నానమ్మా. మీ నాన్నపై ఇంత కినుకదేనికమ్మా: నిన్ను ఎన్నడు మరువలేదే... ఈ రోజు నీ పుట్టిన రోజుకదూ, అది నేను మర్చిపోలేదమ్మా। ఇరవై సంవత్సరాలనుండి వస్తూన్న ఈ రోజు మరువరానిది. నీ పుట్టినరోజు పండుగలు మీ అమ్మ బాగా చేసేదని, నేను తగ్గిస్తున్నానని అనుకుంటున్నావా। నా అరేంజిమెంట్సుకు మీ అమ్మ కూడా చాలా సంతోషించాలి. రా అమ్మ శాంతి ఇలా దగ్గిరగా అమ్మ దొంగా ఇటు వచ్చావా ? నీ చల్లని చేతులతో మండె నా హృదయాన్ని చల్లార్చు తల్లీ రా అమ్మా వెళ్ళకమ్మా నీకోసం గులాబ్ జామ్. రసగుల్లా, జాంగ్రీ. హల్వా, ఇంకా ఇంకా... ఎన్నో శాంతి వెళ్ళకమ్మా పడిపోతావు, శాంతి .. శాంతీ( మెట్లమీదనుండి తూలుతూ పడిపోయి క్రింద వరండాలోకి దొర్లును )

రంగ : ఎంత పని జరిగింది బాబు. దెబ్బ

పర ; లేదు రంగన్నా... అమ్మాయి శాంతిని పిలుస్తుంటే అలిగి వెళ్ళిపోయింది.

రంగ : ఏమిటి బాబు మీ పిచ్చి, ఇరవై సంవత్సరాలనుంచి ఇదే వరస, ఆ అమ్మాయిగారి పుట్టిన రోజు పూజకై ఏర్పాట్లు చేశాను. రండి బాబు,

పర : ( వెంకటేశ్వరస్వామికి పూజచేస్తాడు. స్టేజీకి ఎదురుగా ఉండే ద్వారానికి ప్రక్కగా రెండు ఎన్లార్జిమెంట్సు వ్రేలాడదీసి వుంటాయి. ఒకటి ఆయన భార్యది, రెండవది ఆయన మూడు సంవత్సరాల కుమార్తెది. పరమేశ్వరంగారు తన భార్య ఫోటోకు అగరు వత్తులు

ఆయన

ముఖం దైన్యంగా వుంది. నెమ్మదిగా కళ్ళు వత్తుకుంటాడు.)

పర : కాంతం చూస్తున్నావుగా, నన్ను వంటరిగా విడిచి, వెళ్ళిపోయావు, ఈ బాధంతా వక్కడినే, ఎలా భరించను. నన్నుకూడా నీ దగ్గరకు చేర్చుకోలేవా-శాంతిని వెతికి తీసుకురాలేక పోతున్నాననీ, నవ్వుతున్నావుకదూ ? కనీసం నీవైనా శాంతిని పంపించలేవా । జీవచ్ఛవంలా ఎంత కాలం బ్రతకాలి కాంతం ... ఎంత కాలం బ్రతకాలి ?

రంగ : బాధపడకండి బాబు. భగవంతుడు కనికరించకపోడు.

పర : యీ ఆరాధన, నివేదన, శాంతికోసం కాదా రంగన్నా ?

రంగ : యిదంతా దైవ పరీక్ష బాబు । శాంతి తప్పక లభిస్తుంది. దానికి కొంత ఓపిక పట్టాలి బాబు.

పర : ఆ. ఆశలేకపోతే, కాంతం మార్గమే నాకూ శరణ్య మయ్యేది. ఇంత ఆస్తి, గౌరవం అన్నీ వుండి ఆవేదనతో జీవించడమెందుకు?

రంగ : మీరేం దిగులు పడకండిబాబు. నా బొందిలో ప్రాణం వుండగా మీకే బాధ కలుగ నీయను.

పర : నీవుమాత్రం ఏంచేస్తావు రంగన్నా । నీవేమైనా చిన్నవాడివా, కలకాలం నన్ను కనిపెట్టుకు వుండటానికి ।

రంగ ; అలా అనకండి బాబు. నా జన్మంతా మీకు సేవచేసినా మీ ఋణం తీరదు బాబు. దిక్కూ మొక్కూ లేక వీధిన తిరిగేవాడ్ని చేరదీశారు.

పర : అది మానవ ధర్మం రంగన్నా! సాటివాడు బాధలో ఉన్నప్పుడు, సహకరించలేనివాడిలో మానవత్వ మేముంది చెప్పు ?

రంగ : ఆ జ్ఞానం, అందరికి వుంటుందా బాబు ? ( ఇంతలో కాలింగ్ బెల్ బైట మోగుతుంది )

పర : ఎవరో చూడు రంగన్నా !

రంగ. ( తలుపు తెరుస్తాడు )

జగ : ( ప్రవేశం చేతిలో క్యాంప్ బ్యాగ్, నెత్తిన టోపి, కళ్ళజోడు, వుంది టిప్ టాప్‌గా వుంటాడు ) హల్లో .... మామయ్యా .... బాగున్నావా ?

పర : ఓ। జగన్। ఏరా ఎక్కడనుండి ఇలా వూడిపడ్డావు ?

జగ : ఊడి పడటం కాదు మామయ్యా. వుండిపోదామనే....

పర : అయితే పనీ, గిసీ ఏమీ లేదా అక్కడ ?

జగ : వాట్। ఈ జగన్నాధునికి పని లేకపోవటమా। ఏదో వృద్ధాప్యంలో, ఒంటరిగా బాధపడుతున్నావు. అని మా అమ్మ నన్ను, నీకు తోడుగా వుండమంది.

పర : మీ అమ్మ, నిన్ను, నాకు తోడుగా వుండమంది ? నిజంగా మీ యిద్దరికీ ఎంత దయరా.

జగ : లేకపోతే. నా అంతటివాడిని పని వదిలివేసి, ఇక్కడికి వస్తానా ?

పర : అయితే నేను ఒంటరివాడినని, ఇప్పుడే మీకు తెలిసిందన్నమాట ?

జగ : నో, నో, యు డోన్టు సే. ఇంతకు ముందు మి బాధ్యతలను మీరు చూచూకొనేవారు. మి అవసరాలు తీర్చుకొనే శక్తి వుంది. ఇప్పుడు, ఈ వయస్సుడిగిన పరిస్థితిలో, ఈ ఆస్తి బాధ్యతలు ఎలా నిర్వహించ గలవు ?

రంగ : ఇంతకూ మీరొచ్చింది, ఈ ఆస్తికాపాడటానికన్నమాట ?

జగ : అది సరే। నీవు మా మామయ్యకు పరసనల్ శక్రటరీవా ? అంగ రక్షకుడివా ?

రంగ : రెండునూ ....

జగ : అయితే మన పోస్టు ఖాళీ అన్న మాట,

పర : రంగన్నా వీడు ప్రయాణంలో అలసి వుంటాడు, ముందు స్నానానికి ఏర్పాట్లు చేయి.

జగ : రంగన్నా । మనకి హాట్ ! హాట్ । వాటర్ కావాలి సుమా.

పర : ఇంతకూ నీవు గుడివాడిలో ఏం చేస్తున్నట్లు ?

జగ : నేనా। నేను... ది గ్రేట్ .. గ్రేట్ ఎమెచ్యూర్, ఏక్టర్ అండ్ డైరెక్టర్.

రంగ : డ్రామా యాక్టరా ? సినిమా యాక్టరా బాబు

జగ : అఫ్ట్రాల్ వట్టి యాక్టర్ అనుకున్నావా ? బ్రహ్మాండమైన డైరెక్టర్ ఆఫ్ డ్రామా.... అతి త్వరలో కాబోయే సినీ నటుడు.

రంగ ; సినిమాలో ఆడతారా బాబు ?

పర : ఏడిశాడు, వీడి ముఖానికి సినిమాయాక్టరా సింగినాదం యాక్టరా ।

జగ ; వాట్, సింగినాదం యాక్టర్, మీ దగ్గరే వుంటే అతి త్వరలో డైరెక్టర్నే అవుతాను....

రంగ : ఏమి వేషాలు కట్టారు బాబు ?

జగ : ఒక వేషమా. ఆంధ్ర నాటక రంగంలో, నేను ధరించని పాత్ర లేదు. చంద్రమతి దగ్గరనుండి హనుమంతుడు వరకూ వేశాను.

పర : ఆడంగి వేషాలు వేశావా !

జగ : ఎంత తేలికగా తీసి పారేశావు.

రంగ : లేకపోతే ఆడవేషా లేమిటి బాబు.

జగ : అందులోనే వుందోయి, నటనంతా, పూర్వం పౌరాణిక నాటకాలలో

ఆడవాళ్ళే మగ వేషాలు వేశావారు,

రంగ : ఆడవారు మగ వేషాలు వేసేవారా!

జగ : అవును, సురభీ కంపెనీ స్త్రీలే పురుష పాత్రలు ధరించి. నటించి కీర్తి గాంచారు... ఇహ మన స్థానం....

రంగ : స్నానానికేం పరవాలేదుబాబు, బాయిలర్‌లో నీళ్ళు కాగుతోనే వున్నాయి.

జగ : నాన్‌సెన్స్! స్నానంకాదు రంగన్నా! ప్రఖ్యాత స్టేజీ యాక్టరు.... పద్మశ్రీ.... స్థానం నరసింహారావుగారు, సారంగధరలో చిత్రాంగి వేషం వేస్తే .. మహిళా లోకం బుగ్గన వేలేసుకు చూచేవారు. మగవాళ్ళందరు నీళ్ళు నమిలేవారంటే నమ్ము....

రంగ : ఎందుకని ?

జగ : ఎందుకంటే ఆడదానికంటె అందంగా .... వయ్యారా లొలక బోస్తూ వలపు తలపులు తలత్తేలా, ముగ్ధ మోహనంగా నటిస్తూ వుంటే ఓహో! అనని వా రుండేవారా!

పర : ఇంతకూ నీవు ఆడవేషాలు వేశావు. అంతేనా!

జగ : యు సీ, మామయ్యా, మన నట సామ్రాట్ పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారు.కూడ మొదట ఆడ వేషాలు వేసేవారేనా! ఇహ సూరవరపు వెంకటేశ్వర్లుగారు సక్కుబాయిలో అత్త వేషం వేస్తే కోడళ్ళందరికి హడల్,.... ఇక మనం హరిశ్చంద్రలో చంద్రమతిగా నటించితే యాడనని ప్రేక్షకుల్లేరంటే నమ్ము....

పర : ఛీ! నోరుమూయరా యాబ్రాసిగాడిద. ( ఇంతలో ప్లీడరు జయ రాంగారు ప్రవేశం )

జయ : నమస్తే పరమేశంగారు.

పర : నమస్తే! రండి, కూర్చోండి....రంగన్నా, జగన్‌కు ఏంకావాలో చూడు.

రంగ : రండి బాబు స్నానానికి (రంగన్న, జగన్ లోపలకు వెళతారు)

జయ : (టేబుల్‌పైన పేపరు చదువుతూ) మీ ఆరోగ్యం ఏలాఉందండి ?

పర : ఏమి ఆరోగ్యంలేండి బలవంతంగా బండి లాగిస్తున్నాను,

జయ : మీకు ఈ వయస్సులో విశ్రాంతి అవసరం ఏ వ్యాపకాలు లేకుండా, నిశ్చింతగా వుంటే మీ ఆరోగ్యం కుదుటపడుతుంది.

పర : ఆలోచించకుండా ఎలా ఉండను చెప్పండి. అహోరాత్రాలు ప్రయత్నించినా అమ్మాయి జాడ కనిపిస్తేనా!

జయ : ఆమె ఇంక కనిస్తుందని ఆశిస్తున్నారా ?

పర : అంత రాంతాలలో ఏక్కడో ఇంకా ఆ ఆశ కవిపిస్తూనే వుంది,

జయ : శాంతి తప్పిపోయి 20 సంవత్సారాలు అవుతూ వున్న, ఆమెకోసం మీరు ఎదురు చూస్తునే వున్నారు, కానీ ఫలించ లేదు, కాంతమ్మగారు అదే ఆశతో దుఃఖత వద్ధంటూనే దాటిపోయారు . మీరైనా నా కోరికను మన్నించండి.

పర : అయితే.... కాంతం కోరిక మరచిపోమంటారా ?

జయ : మీరు కొంచం సావధానంగా ఆలోచించండి. కాంతమ్మగారు అన్నారు అంటే, మాతృహృదయము అందుకు అంగీకరించలేదు. పైగా ఆనాడు మీరు ఆమెకు తోడుగా వున్నారు. ఈ నాడు మీరా ఒంటరి. ఈ వార్ధక్యంలో కూడా మీకీ పట్టుదల బాగా లేదు, కనీసం మీ వారలను లెవరినైనా, మీ దగ్గర వుంచుకుంటే....

పర : డబ్బుగలవాడికి వారసులేం కొరత ప్లీడరుగారు?

జయ : ఆ వారసు లెవరో చెప్పితే, తగిన ఏర్పాటు చేస్తాను.

పర : ప్రస్తుతానికి ఆస్తి అమ్మాయి పేరనే వ్రాయండి, ఒకవేళ అమ్మాయి ఆచూకి 5 సంవత్సరాలలో తెలియకపోయిన, ఆమె నేనూ.... అని ఆస్తి కోరకపోయిన, ఏ అనాథ శరణాలయానికో చెందేలా వ్రాయండి.

జయ : మీ యిష్టం . బాగా ఆలోచించండి — అది సరే మీ రిలా ఒంట రిగా కూర్చుంటే ఏంతోస్తుందండీ ? అలా బయటికి వెళతా వస్తూ ఉండకూడదు.

జగ : ( ప్రవేశించి అద్దంముందకూర్చొని తలదువ్వుకుంటూవుంటాడు )

పర : అందుకే పైభాగం అద్దెకిద్దా మనుకుంటున్నాను—కంపెనీకోసం.

జయ : వెరీగుడ్—మంచి ఆలోచన. మళ్ళీ కలుస్తాను.

పర : కాఫీ తీసుకుని వెళుదురుగాని ఉండండి. రంగన్నా కాఫీతీసుకురా.

జయ : ఎందుకులెండి! మళ్ళీ శ్రమ.

రంగ : ( కాఫీ తీసుకొచ్చి పెడతాడు. )

జయ : ( కాఫీ త్రాగి ) వస్తానండి.

పర : మంచిది. ( రంగన్న వెళ్ళి తలుపు గడియవేయును. )

జగ : ఏమిటిమామయ్యా ! కంపెనీ అంటున్నావు. సినిమా కంపెనీయా ?

పర : ఏడిశావు ఎప్పుడూ సినిమాలు, డ్రామాలే కానీ, అసలు చదువు సంగతి చెప్పవేరా ?

జగ : చదువా! స్కూల్ఫైనల్ ముచ్చటగా మూడు సంవత్సరాలు చదివానా?

పర : అయినా పరీక్ష ప్యాసవలేదన్నమాట !

జగ : అసలు నన్ను పరీక్షకు కూర్చోనిస్తేగా.

పర : ఎందుకని ?

జగ : మీ అంతటి ఘనాపాటీలు పరీక్షకు కూర్చోవడమేమిటని హెడ్ మాష్టరు ఆశ్చర్యపోయాడు. ఓహో ! ఇంకా నాకు స్కూల్‌తో పనేమిటని .... కళారంగంలోకి దూకాను. అది సరే .... ఇతకూ, మీ కంపెనీ ....

పర : ఇల్లు అద్దెకిస్తే తోడుగా కంపెనీ దొరుకుతుందని అన్నాను.

జగ : నేను వచ్చేశాగా మామయ్యా ! నీవు వేరే కంపెనీకోసం వెతకడం ఎందుకు ? అయినా దీనికి ప్లీడరు సలహాకావాలా ? ఇంకా నీవేదో విల్లు గిల్లూ వ్రాస్తున్నావేమో అనుకున్నా.

పర : అది అప్పుడే జరుగదులే .. భయపడకు.

జగ : అదికాదు మావయ్యా ! శాంతి ఇంతవరకూరాలేదా ? నీవేమో పెద్దవాడివయ్యావా ? నాకా సరిగా ఇంటిపట్టున ఉండే అవకాశం తక్కువ, ఏ శుభముహూర్తానో, నీవు విల్లువ్రాయ సంకల్పించావు అంటే .... నేను .... ఏమిటి .. నీ మేనల్లుణ్ణి అంటూఉన్నానని మారచిపోయావు సుమా ! ఏమైనా ... నీ ఖర్మఖాండ చేయవలసిన వాడ్ని ....

పర : ఏడిసినట్లేఉంది తెలివి .... ఆస్తి ఉండబట్టి మీ అమ్మకు నీకు ఈ మామయ్య గుర్తుకొచ్చాడు ఇప్పుడు. లేకపోతే, ఇన్నాళ్ళు ఈ ప్రేమా, ఆప్యాయత ఏ మైందో ?

జగ : అప్పుడేవచ్చినా, ఆస్తికోసం వచ్చావంటావని అమ్మనన్ను వెళ్ళవద్దంది మామయ్యా !

పర : సంతోషించాం గాని.... హాయిగా నీవుండదల్చు కు న్న న్నా ళ్ళు వుండు. నా బాధ నీవేమిపడక్కర్లేదు.

జగ : మరీ ఈ జగన్నాధుణ్ణి తీసి పారేస్తున్నావు మామయ్యా .... నా కంటే నీకు కావలసినవాళ్లు ఎవరూలేరు. శాంతి రానూరాదు .... ఒక వేళవచ్చినా, నాకిచ్చి పెళ్ళిచేయక పోవు .... ఎప్పటికైనా ఈ జగన్నాధుడి అవసరాతప్పదు వస్తా. (అంటూ జగన్ మేడ పైకివెళ్ళును. మేడ సెట్ లేకపోయినచో బయటికి పంపవలెను.

(రంగన్న లోపలనుండి వస్తాడు.)

పర : చూశావా రంగన్నా వీడి వుద్దేశం.

రంగ : అంతే బాబు .... బెల్లంవుంటేనే చీమలు చేరుతాయి.

పర : రంగన్నా! స్ట్రాంగ్ కాఫీ తీసుకురా, బుఱ్ఱవేడెక్కింది.

రంగ : అలాగేబాబు. (రంగన్న లోపలికి వెళతాడు. పరమేశంగారు యధాలాపంగా దగ్గరవున్న చెస్సుబోర్డు దగ్గరకువెళ్ళితనే రెండు వైపులా మనిషివున్నట్లుగా ఆడుతుంటాడు)

రంగ : (ప్రవేసించి) బాబూ .... కాఫీ।

పర : సిపాయి ముందుకు వచ్చాడు. .... రాజు వ్యూహంలో చిక్కాడు.

రంగ : కాఫీ చల్లారి పోతుంది బాబు.

పర : అయింది ... మంత్రి ముసలివాడైతే, మంత్రాంగం చల్లారదూ మరి।

రంగ : అది కాదు బాబు.

పర : ఏది కాదు, అబ్బా ... అంతా పాడైంది. ఓ ... కాఫీ యా.

రంగ : బాబూ ఈ చదరంలో మీరు లోకాన్నే మరుస్తున్నారు.

పర : మానవజీవితమేఅంత రంగన్నా। మనమంతా ఆటగాని చేతి పావులం।

రంగ : భగవంతుడు, ఇలా మానవజీవితాలతో ఆడుకోవడం ఎందుకో?

Acc No. 10803

పర : అదే సృష్టిరహస్యం , . . విధి నిర్వహణలో అలసినవిధాత వీణాపాణితో ఆడీ మానవ చదరంగంలో ఒక్కొక్కప్పుడు అనవసరంగా పావు చావునూవచ్చు, చావవలసిన పావు మిగలమువచ్చు

రంగ : అయితే । ఈ ఆటలో మైమరచి పోతారన్నమాట.

పర : నిజమే రంగన్నా . . . దీనివల్లనే నాఅపేదన మర్చి పోగల్గు తున్నాను.

రంగ : కాబోలు . . . అమ్మగారుండగా కూడ మీరు ఎప్పుడు క్లబ్‌లోనే ఆడుతుండే వారు,

పర : అదేమిటి రంగన్నా, ఎప్పుడైనా కాంతం, నేను చస్సుఆడితే తన వ్యూహంలో నా ఎత్తు చిత్తయ్యేది.

రంగ : అవునుబాబు, అమ్మగారికి కూడ చదరంగం అంటే చాలా యిష్టం.

పర : అదేమిటో చిత్రం మనిషికి మనిషికి మధ్య ఆకర్షణ, మమకారం' ఎంత మరచిపోదామన్నా . . , కాంతం నా ఎదుట వున్నట్లు . . · ఆమెతో నేను ఆడుతున్నట్లు . . . అనిపిస్తుంది

రంగ : ఏమిటోబాబు . . , చిన్నమ్మాయిగారు కనుమలగవడంతో అమ్మగారు మనోవ్యాధితోనె మాయమయ్యారు. లేకపోతే ఆ బంగారు తల్లికి అంత తొందరలో రావలసిన మితికాదండి.

పర ; ఏం చేస్తాం . । . మనం . . . నిమిత్త మాత్రులం . . . శాంతి కోసం వెతకని చోటు , . . చేయని ప్రయత్నం వుందా ?

రంగ : భగవంతుడికింకా దయరాలేదు. ఆశలు చిగిర్చి, ఆనందిస్తాడు.

పర : భగవంతుడు ఎప్పుడూ కరుణామయుడే. ఆసలేని వూసుందా ? అందుకే ఆశా జీవితమన్నారు. నాతల్లి ఏనాటికైనా నాకోసం రాకపోతుందా . . , ఆఖరుక్షణంలోనైనా నాన్నాఅన్న శాంతి

పిలుపు వినకపోతనా అనేది నా ఆశ అది నాయావేదనలోని వేదన.

( కాలింగ్ బెల్ మోగుతుంది )

పర : రంగన్నా ! ఏవరో వచ్చారు . . . చూడు . . .

రంగ : ఎవరొస్తారు, బాబు, ఇల్లు అద్దెకిస్తామని వాళారుగా, ఇల్లు చూడటానికే అయివుంటుంది.

( తలుపులు తెరుస్తాడు )

కామే: } నమస్కారమండి.
రామే: }

పర : నమస్కారమండి . . . మీరు . . .

కామే : నేనాండి . . . అ( . . . అ( ! . . నా పేరు కామేశ్వర్రావండి ఫ్రండ్సంతా సింపల్‌గా మిష్టర్ కామ్ అంటారండి. వీడు . . . సారీ. . . . వీరు . . .

పర : మీ స్నేహితులు.

రామే: ఎగ్జాట్‌లీ నా పేరు రామేశ్వరరావు

పర : కూర్చోండి ఏ శరణాలయానికైనా విరాళమా ?

కామే: విరాళమా ! అది కాదు సార్ విశ్రాంతిగా మి శాంతి నిలయంలో నివాసం వుందామని.

పర : అదేమిటయ, ఇదేమైనా సన్యాసుల మటమా ?

రామే: క్షమించండి. మా వుద్దేశం అదికాదు ఈ ఇంటిలో

పర : నేను . . . రంగన్నా వుంటున్నాం మూడవవారెవ్వరూ లేరు,

కామే: చూడండి బయట బోర్డు , . .

రంగ: మేడపైన భాగం అద్దెకిస్తామని అయ్యగారె రాయించారు.

రామే: అందుకే మిమ్మల్ని కలుసుకున్నాం.

పర : ఈ ఇంటిలో వుండేదెవరు?

కామే; మీరు, రంగన్న.

పర : అదికాదయ్యా! ఈ ఇంటిలో అద్దెకుండే దెవరు?

రామే: నేను, కామేశం.

రంగ : అయితే అమ్మాయిగారు, పిల్లలు లేరన్నమాట. ఆడదిక్కు లేక పోతే అందమేముందండి,

రామే: ఇప్పె నెలరోజులలో మా కామేశం భార్య, పిల్లల్ని తీసుకు వస్తాడండి,

కామే: ఒరే! రామం. ఏమిటిరా ఈ అభాండం. సార్....నాకు పెళ్ళీలేదు, గిళ్ళీ లేదు. అంతా వట్టి అబద్ధం.

రామే: ఒరే! కామం! నీవు కామ్‌గా ఉండు. అయినా మా బాబాయిమీద కోపం చెల్లిమీద చూపిస్తావటరా। రేడియో యిస్తానన్నాడు, వెంటనే కొన లేదు, అదేగా నేరం అంతలోనే చెల్లిని కాపరాన్కి తీసుకు రావా। చూడండి. సార్, ఇదేమైనా న్యాయమా? వీడు యెల్లకాలం ఇలా నా రూంలోనే వుంటాడా.

పర : ఇంతకు మీరిద్దరు వుంటారన్నమాట.

రామే; యెస్। యెస్!

రంగ ; మరి వంటా, వార్పు.

కామే: వాంటా-ఛా-ఛా .. ఆ తంటా మనకు లేదు హోటలుమీల్సే।

పర : అయితే అద్దె బాధ్యత ఎవరిది?

రామే: నేను ఇస్తాను.

పర : మీకేమైనా ఆటా, పాటా వచ్చునా ?

కామే : ఏమిటిసార్, మే మేమైనా సినీమా స్టార్సుమా పాడటాన్కి ?

రంగ : సినీ తారలకు కూడా తెరవెనక పాడతారటగా బాబు!

కామే : పాడటమేమి కర్మ. మాటలుకూడ బ్యాగ్రౌండే.

పర : పాటలు రావూ! అయితే పన్నా పడేలా కత్తెర వేస్తారా ?

రామే : ఇదేం ప్రశ్నండి ?

కామే: బార్‌బర్ పని మనికి తెలియదండి....

పర : పోనీ కోటలో పాగావేసి, త్రోసిరాజంటారా ? లేకపోతే ముందుగానే పంత్రిని చంపుతారా ? అది మీలో ఎవరు చేస్తారు ?

కామే: అమ్మబాబోయ్! హత్యా! నా వల్లకాదు బాబు. మీరు యిల్లు అద్దెకు యివ్వకపోయినా పరవాలేదు,

రామే: సార్, మాకు వుద్యోగం ఇచ్చేటప్పుడు కూడా ఇలాంటి చిక్కు ప్రశ్నలు వేయలేదు,

రంగ : చిక్కు ప్రశ్నలేమికాదుబాబు. కొందరు,అర్ధరాత్రి టైములో,పద్యాలు పాడటం. ఏ హార్మోనియమో వాయించుతూ వుంటారు. అందుకని అయ్యగారు ఆ మొదటి ప్రశ్న వేశారు.

కామే : అది బాగానేవుంది, కత్తెర వేస్తారా ? అన్నారేదో ?

పర : అదా మీకు ప్లేయింగ్ కార్డ్సు వచ్చేమోనని చూశా.

రామే : అబ్బే' అది నాకు తెలియదండి.

కామే : ఒక వేళ వచ్చినా, మీరు ఇల్లు అద్దెకివ్వనంటారు. కాబట్టి నేను చెప్పను.

రంగ : అయితే ప్రవేశముందన్నమాట....

కామే : అవునండి....అరెరె నిజం చెప్పేస్తున్నానేమిటి, అబ్బే తెలియదండి.... మరి... హత్యలో ?

రంగ : ఆ ఆటంటే బాబుగార్కి చాలా యిష్టం.

కామే : మనుషుల్ని చంపటం ఒక ఆటా! అది మీకు చాలా ఇష్టమా। ఒరే, రాముం మనకి ఇల్లు వద్దు ఏమీవద్దు పదరా-పోదాం.

రామే : నీ వుండరాకామ్ అదే ఎత్తుకు పై యెత్తు।

కామే : ఏమిటిరా ఇదేమైనా రణరంగమా ?

రామే : ఎగ్జాక్టులీ। చదరంగం।

కామే : చదరంగం ఆటా। ఆ ఆటైతే మావాడు, భేషుగ్గా ఆడతాడండి.

రంగ : అయ్యగార్కి, ఇప్పటికి, చక్కని జోడు దొరికింది. కాలక్షేపానికి.

పర : అయితే ఒక ఎత్తు వేయండి చూద్దాం, (రామేశం కూర్చుంటూ).

రామే : ఊఁ– మీరు జరపండి (అంటూ బోర్డు బాగా పరిశీలుస్తుంటాడు.)

పర : (పావు కదిపాడు) వూఁ.

రామే : (ఒక పావు కదిపి) వూఁ

పర : (ఒక పావు కదిపి పెట్టబోయి మరొకటి పెడతాడు,)

రామే : (పావు కదిపాడు) దీనితో డేఁడి మన్నా। యిః మీరు కదపండి,

పర : గూడ్! మిష్టర్ రాముం. ఆటకట్టింది,

కామే: మరింకేమైనా.. (అర్థోక్తిలో ఆగుతాడు)

పర : ఇల్లు మీకు నచ్చాలిగా।..

రామే : నచ్చటానికేముందండి ఇల్లు బ్రహ్మండంగా వుంది గాని....

కామే : అద్దె.... మాటే ...

రంగ : ఆఁ ఎంత....ఎనభై రూపాయలే!

పర : అవును. ఇంతకు మీరు ఏంచేస్తుంటారు.వుద్యోగమా,వ్యాపారమా?

రామే : వుద్యోగమేనండి. ఇక్కడ ఎ.ఇ. గా వర్కు చేస్తూవున్నాను.

కామే : నేను ఆర్టిస్టునండి.

పర : గూడ్। బాగా వుందండి ఒకరు ఇంజినీరు, మరొకరు ఆర్టిస్టు.

రంగ : ఇంకేం। బాబుగారుకూడ ఫారెస్టాఫీసరుచేసి, పించనులో వున్నారు. వారికి ఈ ఇల్లు ఎప్పుడు సందడిగా వుండాలని వుంటాది. భగవంతుడు ఆ కోరికను తీరనివ్వలేదు. అందుకే ఇల్లు అద్దెకన్నాయిస్తే, పిల్లాపాపతో కళకళ లాడుతుందని వారి ఆశ.

పర : ఇల్లు చూద్దురుగాని రండి

రంగ : క్రింద భాగంలో అయ్యగారుంటారు,

కామే : టాప్ వుందాండి?

రంగ : అదాండీ, బోరింగు పంపండి.

పర : ఈ ప్రక్కగది, నా పూజా మందిరం. అది కిచను, ఈ ప్రక్కది బెడ్ రూం.

రామే : (పూలమాల వేయబడిన ఫోటోను చూపిస్తూ ఆ ఫోటోకు పలుచని తెర వేయబడి వుంటుంది.) ఈ ఫోటో....

రంగ : అమ్మగారిదండి.

పర : మిష్టర్ రామం నాకు మిగిలింది. ఈ చిత్తరువు. మాత్రమే, నా ఆవేదన ప్రతిరోజూ ఆమెకు నివేదిస్తూ వుంటాను. ఆ నిర్మల కోమల మూర్తి, సదా చిరునవ్వు, నవ్వుతూ, నన్ను ఆహ్వానిస్తూ వుంటుంది. అయినా (కళ్ళు తుడుచుకొంటూ) ఆ అనంతుని ఆజ్ఞ రావాలిగ।....

కామే: వాట్! ఈమె మీ భార్యా!

పర : అవును. ఆశ్చర్య పోతున్నారా! ఆమె ఈ ఇంటి కోడలిగా వచ్చి నప్పటి ఫోటో,

రామే : (ఆశ్చర్యంగా ఆ ఫోటో వంక చూస్తూ వుంటాడు.)

కామే : అదికాదుసార్! ఈమె మా రామం చెల్లెలు! నాకు కాబోయే శ్రీమతి

పర : మిస్టర్ కామేశం! ఏమిటి మీ రనేది?

కామే : అవును. అక్షరాల అన్నది నిజమే....

రామే : క్షమించండి. మా కామేశం అన్నదాంటో అర్థం లేకపోలేదు. మా చెల్లెలు, భారతి మీ కాంతమ్మగారు ఒకే పోలిక.

పర : ఒకేపోలికా! నేను నమ్మలేకుండా వున్నాను. మిష్టర్ రామం.

రామే : పెద్ద వారు మీతో పరిహాసమా! అందునా అమరులైన మీ అర్ధాంగి గురించి పరిహసిస్తామా.

కామే; కావాలంటే, వెరీఫై చేయెచ్చును సార్

పర : నాకు ఆమెను ఒకసారి చూపిస్తారా?

కామే: ఆమెను చూడటాన్కి, అంతదూరం వెళ్ళనక్కరలేదు, ఆమె ఫోటో వుంది. చూడండి. (అంటూ డైరీలో వున్న ఫోటో చూపిస్తాడు)

పర : (ఫొటోలను రెండింటిని ఆశ్చర్యంగా చూస్తుంటాడు)

రంగ : అవునండి. అచ్చం అమ్మగారులాగానే వున్నారండి

పర : మిస్టర్ రామం ఆమెను చూడాలి, ఆమెను చూపించండి, దయవుంచి ఈ సహాయం చేయండి. మీ మేలు మరచిపోను.

రంగ : ఒకవేళ .. మన చిన్నఅమ్మాయిగారు కానీ కాదుగదా!

పర : అవును అందుకే ఆమెను చూడాలి, చూపిస్తారుకదూ ?

రామే : మీరు నాలు రోజులు ఓర్చుకుంటే పూరారామం చెల్లెలు మదరాసునుండి రానేవస్తుంది,

పర : మీ తండ్రిగారుపేరు ?

రామే: (మౌనం వహిస్తాడు)

పర : పోనీలెండి మీకిష్టంలేని విషయాన్ని....

రామే: అదేంలేదు, మా చెల్లెలు భారతి బి.యస్.సి. ప్యాసయినది మీ అమ్మాయేమోనని భ్రాంతి పడుతున్నారు మీ అమ్మాయి ఇక్కడ లేదాండి ?

పర : అది అంతా ఒక పెద్దగాధ బాబు....

రామే: క్షమించండి. మీకు బాధ కలిగించాను.

పర : లేదు బాబు ఆ విషయం చెప్పవలసిన అవసరంకూడా కలిగింది. ఇప్పటికి యిరవై సంవత్సరాలక్రితం నేను కాంతం, మా మూడేళ్ళ పాప శాంతి, రామేశ్వరం యాత్రకి వెళ్ళాము. తిరిగి వస్తూవుండగా పాంబన్ నదిపై వంతెన కూలి రైలు నదిలో పడిపోయినది, అనేకమంది అక్కడి కక్కడే మరణించారు, కొందరు నదిలో కొట్టుకొని పోయారు రక్తం ఏరై పారింది. హాహాకారాలాకాశంలో ప్రతి ధ్వనించాయి. బ్రతికిన కొందరితోపాటు, మమ్మల్నికూడ హాస్పటలు చేర్చారుకాబోలు స్పృహ వచ్చి చూచేసరికి, కాంతం, నేను వరుస బెడ్లమీద వున్నాం శాంతి గుర్తుకు వచ్చింది. వెంటనే హాస్పటలు అధికార్లకు తెలియచేశాను. వారు ఆమెకోసం ఎంక్వయిరీ చేశారు. కానీ జాడ తెలియలేదు.

మమ్మల్ని డిస్ఛార్జి చేసిన తరువాత, రామేశ్వరంలో పాపకోసం ప్రతి ఇల్లు గాలించాను. ఫలితం శూన్యమైంది. గుండె బరువై యింది. కొంతాన్కి మతి చలించింది. వెంటనే యిక్కడకు తీసుకు వచ్చాను, శాంతికంటె కొంతాన్ని కాపాడుకోవటం చాలా కష్టమయింది. చితికిన బతుకు చిగిరిస్తుందేమోనని, ఎవరినైనా దత్తత చేసుకుందామనుకున్నాను. కానీ కొంతం కలసిరాలేదు. ఎందర్ని పెంచినా, ఎరువుబిడ్డేగాని కన్న బిడ్డవుతుందాని కన్నీరు కార్చింది. దానితో ఆ ప్రయత్నమూ అంతమయింది ఆఖరికి యీ అంత్య దశలో శాంతివీకిన ఈ ఇల్లు అశాంతి నిలయమైంది, అయినా ఇప్పుడు మీరు చెప్పిన మాటలతో నాకు ఆశ కలుగుతుంది.

కామే: యీ నిరాశ కారాదని మా యాశ.

పర : ఆమె నా శాంతే అయితే నా శేష జీవితం, ప్రశాంతంగా ముగిస్తాను.

రామే : ఈ గాధ విన్న తరువాత మా భారతి మీ శాంతి అవటాన్కికూడ కొన్ని ఆధారాలు కనిపిస్తున్నాయి.

పర : అంటె ఆమె, మీ చెల్లెలుకాదా?

రామే: చెబుతాను, మా మామయ్యకు రంగూన్‌లో కలప వ్యాపారం మా అమ్మ, నేను మామయ్య దగ్గరే ఉండేవాళ్ళం . ఒకసారి మేము ఇండియాకు వచ్చినప్పుడు రామేశ్వరం కూడ వెళ్ళాం. అదృష్టవశాత్తు మేమున్న ఆఖరిపెట్టె పడలేదు: వంతెన కూలిపోగా మేము వెనక్కి వెళ్ళుచుండగా, నదిలో ఒక చెక్కపై చక్కని పాప తేలుతూ కనిపించింది. వెంటనే మామయ్య పల్లెవాళ్ళ సహాయంతో పాపను వడుకు చేర్చారు. కాని ఆ పాప తల్లిదండ్రులెవరో యేమైనారో యెంత ప్రయత్నించినా అంతు తెలియలేదు.

అయితేనేం, అమ్మకా పాపపై మమత కలిగింది. పాప మా యమ్మనే అమ్మ అనుకుంది, అది పీడని యను బంధంగా విరాజిల్లుతుండ మేము రంగూన్ వెళ్ళిపోయేమేగాని. బర్మాలో ఇండియన్లను స్వదేశానికి పంపే సందర్భంలో మేముకూడా తిరిగి మద్రాసుకు చేరుకున్నాము.

పర : ఆమె కాలుమీద పుట్టుమచ్చ లేమైనా వున్నాయా।

రామే: ఆఁ వుందండీ: కుడి కాలు పాదంమీద.

పర : అనుమానం లేదు రంగన్నా। నా శాంతే రంగన్నా....బాబు రామేశం... నా శాంతిని నాకు చూపించు బాబు,

రామే: అంతకన్నానా। అలాగే వెళదాం .. ఇంతకూ మీశాంతి వస్తే .... మాకు ఇల్లు అద్దెకివ్వనట్లేనా ?

పర : నా శాంతి ఇంటికివస్తే ఈ ఇల్లే మీకిచ్చేస్తాను.

రామే: శాంతిమాత్రం నీకు లేదురా కామం.

పర : అప్పే లేదండి. మీరిచ్చ్నయాలేవి మారవు. శాంతి పెండ్లితో ఈ యింటి ప్రశాంతత పరిఢవిల్లాలి.

రంగ : మంచి శుభ వార్త చెప్పారు కాఫీ తెస్తాను, వుండండి బాబు. (అని లోపలికి నిష్క్రమిస్తాడు.)

రామే: విధి వైపరీత్యం. ఒకప్పుడు చాలా విచిత్రంగా వుంటుంది ఒక గతించిన మానవరూపం మరొకచోట అదే పోలికతో మసలుతూ వుంది, (రంగన్న కాఫీ తెచ్చి ముగ్గురికు ఇస్తాడు)

పర : చూడండి, రామేశంగారు మీ తండ్రిగారు ఏం చేసేవారన్నారు ?

రామే : క్షమించండి. ఆ ప్రశక్తి నాకు నచ్చదు

పర : అలా అనకు నాయనా, నేను నీకు తండ్రిలాంటివాడిని, ఏమి అను

కోత చెప్పు

రామే: కన్నబిడ్డని, తన బిడ్డని చెప్పుకోలేని మూర్ఖునిగురించి, ఏం చెప్ప గలను? అమాయకురాలైన నా తల్లిని అపనిందం పాల్జేసిన వంచ కుడు, మానవత్వం మృగ్యమైన గోముఖ వ్యాఘ్రాన్ని తలచు కుంటేనే ప్రతీకార వాంఛ నాలో పరివళ్ళు తొక్కుతుంది.

పర : పాపం! చాలా అన్యాయం జరిగింది. అవును! యెక్కడవున్నా రాయన?

రామే: తెలిస్తే వాడిని ఏనాడో చిత్రవధ చేసి వుండేవాడ్ని.

పర : మరి మీ తల్లిగార్కి కూడ తెలియదూ ...

రామే: తెలియదు. ఆం ఇల్లాలు అపవాదులు అవమానాలు సహించిందే గాని ఆ వివరం ఈనాటివరకు చెప్పలేదు. అయినా ఆ రాకాసి కోసం గాలిస్తూనే వున్నాను. ఇప్పటికి కొంచెం ఆధారంమాత్రం దొరికింది,

పర : ఏమిటది?

రామే: విశ్వపరమేశ్వరరావుఅనే ఫారెస్టరు మా తతగారింటికి ఫ్యామిలీ ఫ్రండ్‌గా వచ్చి వెళుతూనే మా అమ్మను రహస్యంగా పెండ్లి చేసుకుంటానని నమ్మించి, కడకు కళంకాన్నా పాదించాడు.

పర ; విశ్వ పరమేశ్వరరావా! ఫారెస్టరా!

రామే: అవును, అతని గురించి అమ్మను అడిగాను ఏమి చెప్పలేదు. కాని మా ఇంటి ఆప్త బంధువుగా వున్న వృద్ధ నౌకరుద్వారా విజం బయలుపడింది, నాలో ఆనాటినుండి రగిలే జ్వాల వేయి నాల్కలతో వికటాట్టహాసం చేస్తు మహా ప్రళయానికి మార్గం వెదుకుతోంది,

పర : ఆమె ఇప్పుడు మదరాసులోనే వున్నారా?

రామే: ఆఁ-వున్నారు. అహోరాత్రాలు ఆవేదనపడుతూ, తన దురదృష్టానికి, కుమిలిపోతూ మృత్యువుకోసం ఎదురు చూస్తూవుంది .... ఆయన జాడ చెప్పమ్మా ... ఆయన పాదాలు పట్టుకొనైనా తీసుకు వస్తానని బ్రతిమాలుకున్నాను. కానీ, నా యావేశం ఆమె వైధవ్యానికి కారణం కాబోతుందని పెదవి కదపలేదు.

పర : మీ అమ్మపేరు గోవర్ధనమా?

రామే: అవును. మీకెలా తెలుసు?

పర : ఆఁ... ఆఁ.... ఆ ఆదుర్మార్గుడు— దుర్మార్గుడుని నేనే బాబు— నేనే విశ్వపరమేశ్వరరావుని,

రామే: మీరా।

కామే: మీరు చెప్పేది నిజమా?

పర : నిజంబాబు నేనే....యిహ నీ పగ తీర్చుకో

రామే: (బిగ్గరగా, వికృతంగా నవ్వుతుంటాడు) సెహబాస్। యిన్నాళ్ళకు నా కోరిక తీరబోతుంది. అమాయకుల జీవితాలతో ఆడుకొనే నిన్ను, ఆద్యంతం నీవేయని నమ్మి, అంకపాళి జేరిన యతివ నాఘ్రాణించి ఆడదాన్ని ఆట బొమ్మగా చేసిన నిన్ను అంతర్ధానమైన నిన్ను అంత సులువుగా విడిచిపెడతానా? (జేబులోనుండి పిస్టలు తీస్తాడు) ఎప్పుడెప్పుడాయని ఈ పిస్టలు నీకోసం ఎదురుచూస్తూవుంది. హాహాహా ఆ। ఛ-ఛ నిన్ను అంత తేలికగా చావనివ్వకూడదు—

పర : బాబు—రామేశం—నిన్ను క్షమించమనే అర్హత నాకు లేదు,.... అయినా ఒక్కసారి నామాట విను— మీ అమ్మకు జరిగిందనే అన్యాయం కావాలని చేసిందికాదు. కాలం మమ్మల్ని దూరం

చేసింది, ప్రకృతి మరో కన్యాయం చేసింది, నా యావేదన నీ కెలా అర్థమౌతుంది. అన్నీ అనుకున్నట్లు నెరవేరతాయనే ఆనందంలో నున్న నాకు అకస్మాత్తుగా బదలీ అయింది. అయిష్టంగానైనా నేను కొత్త చోట కాలుపెట్టి గోవర్ధనంకొరకు తిరిగి వచ్చాను, కాని నా అదృష్టం నన్ను వెక్కిరించింది గోవర్ధనం కుటుంబం ఆవూరు వదలి వెళ్ళిపోయారని తెలిసింది ఆవేదనతో అలమటించాను. దేశం నలుమూలలా తిరిగని వూరు లేదు. చేయని ప్రయత్నంలేదు. కాని నా యాశ అడియాసయ్యింది. జీవితమే వృథాయనిపించింది. ఆఖరికి చావడానికికూడా, ప్రకృతి అడ్డు నిలచింది. శూన్యమే శరణ్యమయ్యింది. ఏంచెయ్యను। నీవేకాదు, తోటి మానవులలో తొంగి చూచే వికటాట్టహాసం నన్ను కృషింప చేస్తుంది. నన్ను సమర్దించుకొని, ఇంకా జీవించాలని లేదు. ఏనాడో మృత్యుదేవతకు మోకరిల్లాను. కానీ వేదన యీ నాటికి చల్లని తల్లి చెవిని బడింది, చాల సంతోషం. అంతేకాదు నా గోవర్ధనం జీవించి వుంది. నా పిల్లలిద్దరికీ తల్లిగా జీవించి వుంది. ఆ పవిత్ర మూర్తికి నీయంతటి పుత్రుడున్నాడు. అందుకే నా కింకా సంతోషంగా వుంది. నీ ఎదుట అపరాధిగా నిలబడ్డానని బాధలేదు, నీ చేతిలోనే మరణించడం నాకు గర్వంగా వుంది. యింకా ఆలస్యం చేయక బాబు. కానీయ్ (అంటూ సూటిగా సజల నేత్రాలతో పరమేశం చూస్తూ నిలబడతాడు.)

కామే: ప్రాణ సమానంగా ప్రేమించిన అర్ధాంగి కనిపించ లేదని నీవు చేసిన ప్రయత్నమేది? ప్రయత్నిస్తే ఫలితం లేకపోయేనా?

రామే: కన్న కూతురు కనిపించ లేదని బాధపడుతున్నారే. మరి....ఆ కన్న కూతురే ఈనాడు మీచే వంచితయైన అనాధ సంరక్షణలో

పెరిగి పెద్దదై ఇల్లాలు కాబోతుందంటె మనసు। మమత మాకున్నాయి కనుకనే. యిప్పటికీ మిగిలిపోలేదు. మీలా, కసాయి వాడిలా కసి తీర్చుకోవాలంటే –

కామే : రామం (బిగ్గరగా అని రామం చేతిలోని పిస్టల్ విదిలించి వేయును పిస్టల్ మేడ మెట్లు దగ్గరగా పడును)

పర : బాబు!! అందుకే శాంతిని నాకు దూరం చేశాడు భగవంతుడు. ఇంకా పొడిచి, పొడిచి ఎందుకు చంపుతావు తృప్తిగా చనిపోయె అవకాశాన్నయినా యివ్వు, బాబు నీ కసి తీరా ఆ పిస్టలు కాల్చు కన్న బిడ్డ చేతిలో కన్ను మూయుటంకన్న కావలసినదేమున్నది కాల్చు బాబు కాల్చు-వెనకాడకు-కానీ కాల్చేయుము. నా చిన్న కోరికను మన్నిస్తావా? ఒక్కసారి నాన్నా-నాన్నా! అనగలవా?-అను బాబు హా హా హా-అనలేవా? అవునులే ఎలా అంటావు అపరాధిని-నిజమే-ప్రతీకారం తీర్చుకొనేటప్పుడు ప్రత్యర్థి పన్నాగాలకు మోసపోరాదు, నిజమే! నీ ధర్మం నెరవేర్చు బాబు. నెరవేర్చు-

రంగ : ఏమిటి బాబు ఇదంతా గందరగోళంలా వుంది.

పర : గందరగోళం కాదు రంగన్న। యీ రామేశంగా రెవరనుకున్నావు, మన గోవర్ధనం ముద్దు బిడ్డ, అతను తండ్రిగా అంగీకరించినా అంగీకరించకపోయినా, అతడు నా బిడ్డే: నా వంశాంకురమే, కాదా రంగన్నా?

రంగ : అయ్యో బాబో-ఆ అమ్మగారి కొడుకా బాబు, శాంతించు బాబు. అయ్యగార్ని నీవు అర్థం చేసికోలేదు బాబు. ఆ బాబు యీ నాటికీ గోవర్ధనమ్మగారికోసం కంట తడి బెట్టని రోజు లేదంటే నమ్మ బాబు.

రామే : లేదు రంగన్న। ఈ పాపికి, తగిన ప్రాయశ్చిత్తం జరగాలి.

నా తల్లివి క్షోభ పెట్టి తాను నిశ్చింతగా ధర్మ పన్నాలు వల్లిస్తుంటె తన్మయత్నంలో మోస పొమ్మంటావా ।

రంగ : తొందర పడకు చిన బాబు-బాబుగారి మనస్సు వెన్నలాంటిది. ఆ బాబు తెలిసి అన్యాయం చేయలేదు, ఆ బాబును కంటికి రెప్పలా కనిపెట్టుకొని వున్నాను. లేకపోతే ఆ బాబు మీ కీపాటికి కనిపించే వారేకారు. నా పట్టుదలమీదే కాంతమ్మగారినై'నా చేసికొన్నారు. ఆ తల్లయినా మా మాట దక్కించలేదు.

రామే : ఈ కట్టు కథలు, నా నిశ్చయాన్ని మార్చలేవు రంగన్నా.

రంగ : హుం వయస్సు అలాంటిది బాబు . వయస్సుకున్న బిరుసే మనస్సును బెనకనివ్వదు, యింక ఆలోచనకి అవకాశమెక్కడుంది? బాగా ఆలోచించండి. వారిలో నిజాయితీ తెలిసిన మీ తల్లికి యీ బాబు వునికి తెలిస్తే ఆ తల్లి రెక్కలు కట్టుకొని వాలదూ? అప్పుడైనా నిజానిజాలు మీకు తెలియకుండా వుంటాయా?

రామే : కాదు రంగన్నా! ఆడది దీపం వత్తిలాంటిది. తాను నిలువెల్లా దహించుకుపోతున్నా తాను నమ్మిన దానికి అపకీర్తి అంటకుండా తానే నసించిపోతుంది. అందుకే ఆమె తన కన్యాయం చేసిన వారివి పేరు బయటపెట్టలేదు.

రంగ : నిజమే బాబు. మీ అమ్మగారలాంటిదే కానీ పెద్దబాబుగారు మోస కారులే అయితే, నిజాన్నింత నిర్మోహమాటంగా చెప్పరు. మీకంటె కోపం, పట్టుదల గల మనిషి, వారు తుపాకి పట్టడంలో అందెవేసిన చెయ్యి. వారిలో కసాయితనం మసలుతుంటె మీరింతసేపు మాట్లాడరు. కాలు కదిపే అవకాశమే మీ కుండేదికాదు.....మీ రన్న మాటలకు మీ రెవరో తెలిసిన తరువాతకూడ మమకారంతో

మిన్నకున్నారంటే. దాక్షిణ్యం లేకా? మోసమే చేసుంటే వారి వుదంతం తెలిసిన ఒక్కగా నొక్కరు, అందునా ప్రతీకార వాంఛలో నున్న మిమ్మల్ని, ఇంతవరకు వుంచేవారా? యెప్పుడో—

పర : రంగన్నా! (రంగన్నను వారిస్తాడు)

రంగ : ఆపకండి బాబు! అన్నీ తెలిసినవాణ్ణి అన్యాయం జరుగుతుంటె, చూస్తూ వూరుకోలేను బాబు. మీ రింతకాలం బాబుగారి వునికి కోసం వెదుకుతున్నారే, యిప్పటికీ తెలుసుకోలేక పోయేరే? పోనీ బాబుగారు శాంతమ్మగారికోసం విశ్వ ప్రయత్నం చేస్తున్నారని మీరు నమ్మరుగదా!

ఆమె అంటె పెద్ద బాబుకు వల్లమాలిన ప్రేమ అని చెప్పుతున్నారే! మరి ఆబాబుకు యింతరకు ఆమె ఆచూకీ యెందుకు తెలియలేదంటారు! మీరు శాంతమ్మగారి తల్లి దండ్రులకోసం గాలించామన్నారే మీ కెందుకు తెలియలేదు, యిదంతా ప్రయత్న లోపమేనా? చెప్పు చినబాబు, చెప్పు. మాట్లాడవేం? ఎన్నెన్నో చిన్న కెరటాలు కలిసి ఒక పెద్ద కెరటమైంది చిన్నచిన్న కెరటాలు చేసే చిన్నచిన్న శబ్దం ఘోషగా మారినప్పుడు! ఆ శబ్దాన్ని మనం వింటున్నాం. చిన్న కెరటాల శబ్దం మనం వినలేకుండా వున్నాం. అలాగే మనిషిలో జ్వాలలు రేపుతున్న అగ్నిగోళాలు మీ కగపడుతున్నాయా బాబు చెప్పండి.... అనుభంతోగాని అర్థం గాదు. బాధలేక వ్యసన రుచి బోధ పడదు. అందుకే సానుభూతి కావాలి బాబు, ఆవేశం వినాశనాన్కి కారణం.... నిదానంగా ఆలోచించు బాబు

రామే : నిజమే రంగన్న! ఆవేశంలో ఆలోచించ లేకపోయాను... నాన్నా—నాన్నా... నన్ను క్షమించు. నాన్నా ...

పర : బాబు.... రామం... (రామేశాన్ని కౌగలించుకుంటాడు) రంగన్నా!

నీవు నిజంగా ఆ పత్రదైవానివి: మా ఇంటి జ్యోతిని వెలిగించావు, ఇంక ఆలశ్యం లేకుండా ప్లీడరుగార్ని పిలువు. యీసంతోషవార్త వారికి చెప్పు. నా కుమారుడు, కూతురు ఇద్దరు వచ్చారు. వారికే నా యావదాస్తి వ్రాయమని చెప్పు వెళ్ళు రంగన్నా-తొందరగావెళ్ళు. (జగన్ మేడమీద నుండి క్రిందికి దిగుతూ వుండగా అతని కాలికి పిస్టల్ తగులుతుంది. ఆ పిస్టల్‌ను చేతిలోనికి తీసుకొని పైకి పేల్చుతాడు అప్పుడు అందరు జగన్‌వైపు తిరుగుతారు.)

జగ : మావయ్యా ఆస్తి. నాకు దక్కకుండా ఎవరో దారేపోయే దానయ్యకు రాస్తే నేను సహించను నాకు ఆ ఆస్థిలో వాటా రావాలి. అడ్డు వచ్చారా కాల్చేస్తాను.

రంగ ; (పరిస్థితిని అర్థం చేసుకున్న రంగన్న వెంటనే తలుపులు మూసి పిస్టల్‌కు ఎదురుగా నిలబడతాడు) నీవా జగన్‌బాబు, ఇంత దుర్మార్గానికి తలబడ్డావా!

జగ : రంగన్నా! లే _ అనవసరంగా నన్ను అడ్డగించకు.

రంగ : పెదబాబుగారికోసం నా ప్రాణాన్నైనా వదులుతాను. కానీ నీలాంటి చీడపురుగుని మాత్రం వదలను.

జగ : అనవసరంగా ఛస్తావు.

రంగ : (కామేశాన్ని వెనకనుండి జగన్‌ను పట్టుకోమని కను సైగ చేసి తాను ముందుకు వెళుతూ వుంటాడు) రా-కాల్చు-రా-(కామేశం జగన్ చేతిలోని పిస్టల్‌ను తన చేతితో క్రింద పడునట్లుగ కొట్టును. ఆ వెంటనే రంగన్న, కామేశం జగన్‌ను పట్టుకొని ఎడాపెడా తన్ని రామేశం ముందుకు తోయును. జగన్, పరమేశం పాదాలపై పడును)

రామే : ( క్రిందపడిన జగన్‌ను చొక్కాపట్టుకు పైకిలేపి ) ఎవరునీవు

ఏందుకిలాచేశావు ?

రంగ ; పెద్దబాబుగారి మేనల్లుడు బాబు,

పర : జగన్ నీవా ? ఇదేం బుద్ధిరా దుర్మార్గుడా!

జగ : ఏమి బుద్ధో! నాకు అన్యాయం జరుగుతుంటె సహిస్తావా ?

పర : ఛీ దుర్మార్గుడా! రామేశం నా రక్తం పంచుకొని పుట్టిన బిడ్డరా. (రామేశం వంక చూచి) ఇకనైనా నన్ను క్షమించి శాంతిని. మీ అమ్మను తీసుకురా బాబు

కామే : ఒరే రామం వీడిని పోలీసులకు వప్పగించితే పోలా ?

జగ : పోలీస్ స్టేషన్‌కా, అమ్మ బాబోయ్, మావయ్యా మావయ్యా బుద్ధి గడ్డితిని ఇలా చేశాను. ఇంక ఎప్పుడు ఇలాంటి పని చేయను, నన్ను ఓదిపించు మావయ్యా—

పర : పోనీ రామం వాణ్ణి విడిచిపెట్టుబాబు. (రామం జగన్‌ని విడిచి పెడతాడు)

పర : బాబు రామం ఇలా రా బాబూ, (కాంతం ఫోటో దగ్గరకు తీసుకు వెడతాడు) చూశావా కాంతం నా ప్రార్థన ఫలించింది. కూతుర్నే కాదు నీకు కొడుకును కూడా తీసుకు వచ్చాను! ఉప్పొంగిన కెరటాలు పువ్వులు వేసావా పాదాలే తాకేయి చూశావా ? ప్రకృతి మాతృత్వానికి సాక్షమిస్తుంది కదూ? భగవంతుడు కరుణామయుడు. ఈ ఇద్దరు పిలలూ నాకు రెండు కండ్లు, వీళ్ళే నా శాంతి సుమాలు.

రంగ : అంతేకాదు బాబూ! అనుకోకుండా అల్లుడుగారుకూడా వచ్చారు:

కామే : ఇంకా ఆలస్యం దేనికి అత్తయ్యని, శాంతిని ఇక్కడకు రమ్మని ఫోన్ చేస్తాను.

పర : శుభం— అలాగే చేయండి (తెర వాలుతుంది)

V.R NARLA MEMORIAL LIBRARY (V.R NARLA) D.P.R.I. Acc. No.

BCi

AOUA105B135

రచయిత

పరిచయం :



చిలకలపూడి

వెంకట్రావు

గుడివాడలో ది 12-8-1938 న జన్మించారు. చిన్న నాటినుంచి నాటక కళపట్ల శ్రద్ధాశక్తులు మెండు.

దాదాపు 15 సంవత్సరాలనుండి ఔత్సాహిక నటులుగా రంగస్థలంపై కృషిచేస్తున్నారు. నాటికలు వ్రాయడం: ప్రదర్శించడం వారి ఐచ్ఛికం.

ప్రస్తుతం విజయవాడ రైల్వే లోకోషెడ్‌లో పని చేస్తున్నారు

ముద్రణ పొంది వెలుగులోకి వచ్చిన వారి తొలి రచన ఇది. ఆంధ్రదేశం వారిని ఆదరించి ఆశీర్వదిస్తుందని మిత్రుల ఆకాంక్ష.

---


## జయశ్రీ పబ్లికేషన్స్

కొత్తపేట - విజయవాడ-1.

## మనము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపత్రిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | AOUA105B135 |
| పుస్తకం పేరు | గీతాలు |
| తారీఖు | 31 December 2025 |
| ముందు అట్ట | Yes |
| వెనుక అట్ట | Yes |
| మొత్తం పేజీలు | 41 |
| పెద్ద సైజు పేజీలు | NO |
| ఖాళీ పేజీలు | Ki 13ci |
| లేని పేజీలు | NO |
| తయారు చేసినది | Kethina |
| పేజీలు విడదీసినది | Kethina |
| స్కాన్ చేసినది | Teja |
| పరీక్ష చేసినది | anusha |
| పేజీలు సరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| పరిస్థితి | good |